THURS - M U_SAT - M U.qxd 11-01-2024 09:32 PM Page 1

మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి కేంద్రాలుగా నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న) తెలుగు దినపత్రికకు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంప్రదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 204/ 12 శుక్రవారం, జనవరి 2024 పేజీలు: 4/వెల రూ5/-

## అయోధ్యకు ఉగ్ర బెదిరింపులు

### యూపి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసిన నిఘావర్గాలు

అయోధ్య,జనవరి11

(మరో ఉదయం):

అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 22వ తేదీన జరగనుండగా అప్పుడే ఉగ్ర బెదిరింపులు మొదలయ్యాయి. దీంతో యూపి ప్రబుత్వం అప్రమత్తం అయ్యింది. వేలాది మంది అతిథులు హాజరు కానున్న నేపథ్యంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. అయోధ్లో ఓ ఉగ్రవాది దాగి ఉన్నారని సమాచారం ఇచ్చాయి. రాజకీయ నేతలు, అధికారులపై దాడి చేసి అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తారని తెలిపాయి. ఇజ్రాయెల్- హమాస్ ఘర్షణలో భారత్ ఇజ్రాయెల్ వైపు నిలబడిన సంగతి తెలిసిందే. భారత ప్రభుత్వ వైఖరి ఉగ్రవాదులు దాడి చేసేందుకు ఉసిగొల్పి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. ఐబీ హెచ్చరికలతో ఉత్తరప్రదేశ్ అధికారులు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రామ జన్మభూమి ప్రారంభ వేడుకల కోసం విధుల్లో ఉన్న భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. అయోధ్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లోని మిగిలిన చోట్ల కూడా దాడులు చేయాలని ఉగ్రవాదులు వ్యూహారచన రచించాయని ఐబీ అధికారులు సమాచారం ఇచ్చారు. అంతర్జాతీయ సమాజంలో భారత్‌ను తక్కువ చేసే ప్రయత్నాల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సోషల్ మీడియాలో పలు పోస్టులు సిద్ధం చేశారని వెల్లడించారు. ఐబీ హెచ్చరికలతో అయోధ్యలో 1500 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయోధ్యలో యెల్లో జోన్‌లో ఫేస్ రిగక్నిషన్ టెక్నాలజీతో కూడిన 10,715 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు అమర్చారు. వీటిని ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్‌తో అనుసంధా నించారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షిస్తారు. వైమానిక దాడుల నుంచి రక్షణ కోసం యాంటీ డ్రోన్ సిస్టమ్ ఉపయోగిస్తున్నారు.

# టిపిపిఎస్సీ ప్రక్షాళన



- పటిష్ట సంస్థగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్
- నిబద్ధత కలిగిన అధికారిని ఛైర్మన్‌గా నియమించే ఛాన్స్
- రాజకీయాలకు దూరంగా సభ్యుల నియామకం
- కసరత్తు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి11

(మరో ఉదయం):

ఉద్యోగాల భర్తీకి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా టిపిపిఎస్సీన ప్రక్షాళన చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీనిని పకడ్బందీ సంస్థగా తయారు చేసి, సమర్థులైన అధికారులను నియమించి ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వడం ద్వారా నిరుద్యోగులకు భరోసా కల్పించే ప్రయత్నంలో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే యూపిపిఎస్సీ ఛైర్మన్‌ను కలసి అక్కడ అనుసరిస్తున్న విధానాలను సిఎం తెలుసుకున్నారు. అదే తరహాలో సర్వీస్ కమిషన్‌ను పునరుద్ధరించాలని చూస్తున్నారు. రిటైర్ట్ లేదా సర్వీసులో ఉన్న నిబద్ధత కలిగిన ఐఎఎస్ లేదా ఐపిఎస్‌ను ఛైర్మన్‌గా వేసి పరీక్షలు నిర్వహించాలని యోచిస్తున్నారు. సభ్యులను కూడ రాజకీయాలతోసంబంధం లేని వారిని, నిష్ణాతులను, అకడమిక్ అనుభవం ఉన్నవారిని వేసే ఆలోచనలో సిఎం ఉన్నారు. గత ప్రభుత్వ హయాంలో పరీక్ష పేపర్లు లీక్ కావడంతో కమిషన్ అభాసుపాలయ్యింది. ఐఎఎస్ అధికారి ఛైర్మన్‌గా ఉన్నా లాభం లేకుండా పోయింది. పేపర్ల లీకేజీల వ్యవహారంలో నాటి కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీంతో నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం పోరాడుతున్నా పట్టించుకోలేదు. సరికాదా లక్షా 40వేల ఉద్యోగాలను భర్తీ చేశామని బుకాయిస్తూ వచ్చారు. ఎక్కడ, ఎప్పుడు, ఎలా భర్తీ చేశారన్నదానికి సమాధానం లేదు. అందుకే నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శిస్తోంది. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి ఓకే చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ తర్వాత ఐదు గ్యారంటీల అమలుకు ముందడుగు వేసింది. ప్రజాపాలన - అభయహస్తం పేరుతో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. ఇప్పుడు తాజాగా తెలంగాణలో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొంది. ఫిబ్రవరి లోనే ఉద్యోగాల నియామకాలు మొదలు పెడుతామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దీంతో ఉద్యోగ నోటిఫికేషన్ కోసం లక్షలాది విద్యార్థులు ఎదురుచూస్తున్న పరిస్థితి. టీఎస్పీఎస్సీ ఛైర్మన్, సభ్యుల రాజీనామా ఆమోదంతో ఉద్యోగాల నియామకాలకు అడ్డంకులు తొలగిపోయాయి. అతి త్వరలో టీఎస్పీఎస్సీ బోర్డు ఛైర్మన్, సభ్యులను సర్కార్ నియమించనుంది. ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐఏఎస్ లేదా ఐపీఎస్ ఆఫీసర్‌ను నియమించే అవకాశం ఉంది. ఇటీవలే యూపీఎస్సీ ఛైర్మన్‌ను సీఎం రేవంత్ కలిసిన విషయం తెలిసిందే. పారదర్శకంగా బోర్డు ఉండేలా కసరత్తు చేపట్టారు. ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. టీఎస్పీఎస్సీ బోర్డులో ఛైర్మన్‌తో పాటు 10 మంది సభ్యులు ఉండనున్నారు. బోర్డులో ఉండాల్సిన నిపుణుల కోసం ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. సీఎం విదేశీ పర్యటన తర్వాత కొత్త బోర్డు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించడానికి ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఈ క్రమంలో తెలంగాణ సర్వీస్ కమిషన్‌పై సిఎం రేవంత్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## సిఎం రేవంత్‌తో గూగుల్ వైస్ భేటీ

హైదరాబాద్,జనవరి11

(మరో ఉదయం):



గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ తోట గురువారం సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులపై రేవంత్‌తో చంద్రశేఖర్ చర్చించి ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారు.. తెలంగాణ పౌరుల అవసరాలను తీర్చడానికి నాణ్యమైన సేవలను అందించడానికి విస్తృత సాంకేతికత, నైపుణ్యం తమ వద్ద ఉందని చంద్రశేఖర్ వివరించినట్టుగా తెలుస్తోంది. గూగుల్ మ్యాప్స్, గూగుల్ ఎర్త్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి సాధ్యమయ్యే రహదారి భద్రతపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: జనవరి11 (మరో ఉదయం):

ప్రధాని నరేంద్ర మోదీ అజ్మీర్ షరీఫ్ దర్గాకు చాదర్ పంపించారు. గురువారం నాడు ఢిల్లీలో ముస్లిం మత ప్రముఖులు మోదీని అతని నివాసంలో కలిశారు. అజ్మీర్ షరీఫ్ దర్గాలో సూఫీ మత గురువు మొయినుద్దీన్ చిస్తీపై కప్పేందుకు చాదర్‌ను అందజేశారు. ప్రధాని మోదీ ఏటా అజ్మీర్ దర్గాకు చాదర్ పంపిస్తారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివెరియాలని ప్రధాని మోదీ సందేశం ఇచ్చారు. మొయినుద్దీన్ చిస్తీ సమాధిపై చాదర్ కప్పే సమయంలో ఆ సందేశం చదువుతారు.

## రెండు ఎమ్మెల్సీలకు నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్,జనవరి11(మరో ఉదయం):

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ జారీ అయ్యింది. గురువారం ఉదయం అసెంబ్లీ కార్యాలయం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీలకు విడివిడిగా నోటిఫికేషన్ జారీ అయ్యింది. నేటి నుంచి ఈనెల 18 వరకు నామినేషన్‌లకు గడువు. ఈనెల 22న నామినేషన్‌ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. జనవరి 29న ఎన్నికలు జరుగనున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎన్నిక జరుగనుంది. పోలింగ్ ముగిసిన తర్వాత అదే రోజు సాయంత్రం కౌంటింగ్.. ఫలితం వెలువడనుంది. కాగా.. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి కడియం శ్రీహరి, హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. దీంతో ఇద్దరు ఎమ్మెల్సీ స్థానాలకు రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ ఈ రెండు స్థానాలను గెల్చుకునే అవకాశం ఉంది. అయితే ఎవరిని పోటీలోకి దింపుతారన్నది చూడాలి. పలువురు అభ్యర్థులు పోటీలో ఉన్నారు. జగ్గారెడ్డి, షబ్బీర్ అలీ తదితరులు ప్రయత్నంలో ఉన్నారు.

## అయోధ్య అందరి కార్యక్రమం

### కాంగ్రెస్ రాజకీయం చేయడం సరికాదు: బండి

కరీంనగర్,జనవరి11(మరో ఉదయం):





అయోధ్య రామయ్య అందరికీ దేవుడని.. రామ మందిర నిర్మాణం బీజేపీ కార్యక్రమం కాదని ఆ పార్టీ ఎంపీ బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇది కోట్ఆది భారీతీయులకు సంబంధించిన కార్యక్రమమని అన్నారు. ఇదేదో రాజకీయ కార్యక్రమంగా

## 14నుంచి రాహుల్ న్యాయ్‌యాత్ర

### మణిపూర్‌లో మొదలు..ముంబైలో ముగింపు

న్యూఢిల్లీ,జనవరి11(మరో ఉదయం):



కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర జనవరి 14న మణిపూర్ నుంచి ప్రారంభం కానుందని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి శమా అహ్మద్ పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఈ మేరకు తెలిపారు. మణిపూర్‌లో ప్రారంభమయ్యే ఈ యాత్ర దేశంలోని 15 రాష్ట్రాల గుండా కొనసాగి ముంబయిలో ముగుస్తుందన్నారు. ఈ క్రమంలో యాత్రలో భాగంగా 110 జిల్లాలు, 100 లోక్‌సభ స్థానాలు, 337 అసెంబ్లీ స్థానాలను కవర్ చేయనున్నట్లు చెప్పారు. ఈ యాత్ర కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధం కావాలని సూచించారు. అంతేకాదు ఈ యాత్రలో భాగంగా దేశంలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలను ప్రస్తావించనున్నట్లు చెప్పారు. దీంతోపాటు దేశంలో యువత ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తు చేశారు. బీజేపీ(ఃఏఖ) ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని శమా అహ్మద్ ఆరోపించారు. మరోవైపు నిత్యావసరాల ధరలతోపాటు ఇంధన ధరలు కూడా భారీగా పెరిగిపోయాయని అన్నారు.

# కాంగ్రెస్ దుష్ప్రచారం వల్లనే ఓడిపోయాం

- పనులు చేయకుండా ప్రచారం చేస్తే బాగుండేది
- అయిన మూడోవంతు సీట్లను గెల్చుకున్నాం
- ఓట్ల తేడాకూడా కేవలం 1.85 శాతం మాత్రమే
- కలసికట్టుగా పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలి
- మహబూబాబాద్ సమీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్



హైదరాబాద్,జనవరి11 (మరో ఉదయం):

పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనము, రాజకీయ ప్రచారమే గురించి ఏనాడు ఆలోచించలేదని అన్నారు. ప్రజలు కూడా బీఆర్ఎస్ ను పూర్తిగా తిరస్కరించలేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మహబూబాద్ పార్లమెంట్ నియోజకర్గ సన్నాహక సమావేశం లో కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అబద్దాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే బీఆర్ఎస్ గెలిచేదని అన్నారు. వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో అమలు చేసినా,ఏనాడు కూడా ప్రజలను లైన్లలో నిలబెట్ట లేదని స్పష్టం చేశారు. .బీఆర్ఎస్‌కి మూడో వంతు సీట్లు 39 వచ్చాయి. 14 స్థానాల్లో ఓటమి కేవలం గరిష్టంగా 6 వేల ఓట్ల తోనే జరిగింది. మొత్తంగా కాంగ్రెస్ మనకు తేడా కేవలం 1.85 శాతం అన్నారు. పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుంటామని అన్నారు. అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తామని తెలిపారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడ తామని అన్నారు. గిరిజనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పొడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలు అనేక కార్యక్రమాలను మన ప్రభుత్వం గతంలో అందించిందన్నారు. అయినా గిరిజనం ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదు, ఇలాంటి వాటన్నింటి సమీక్ష చేసుకుని ముందుకుపోతామన్నారు. ప్రజలు మనకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. అధికారంలోకి వస్తాం అని కాంగ్రెస్ పార్టీ వాళు కూడా అనుకో లేదు. నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని కేటీఆర్ అన్నారు.

మిగతా 2 లో

## హిందూ వ్యతిరేకతను చాటుకున్న కాంగ్రెస్

- అయోధ్యను రాజకీయం చేసిందే ఆ పార్టీ
- కాంగ్రెస్ బహిష్కరణ పిలుపుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,జనవరి11(మరో ఉదయం):



అయోధ్య కార్యక్రమాన్ని బహిష్కరించడం ద్వారా కాంగ్రెస్ తన హిందూ వ్యతిరేకతను మరోమారు చాటుకుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ దివాళాకోరు రాజకీయాలకు ఇది పరాకాష్ట అన్నారు. అయోధ్యతో రాజకీయాలకు సంబంధం ఏముందన్నారు. ఇది దేశా ఔన్నత్యానికి, గౌరవానికి ప్రతీక అన్నారు. రామమందిరం ప్రారంభోత్సవాన్ని కాంగ్రెస్ బహిష్కరించడంపై కిషన్‌రెడ్డి ఫైర్ అయ్యారు. బహిష్కరించటం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. అయోధ్య ఆలయ ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలన్న కాంగ్రెస్ నిర్ణయం.. హిందువులను అవమానించటమే అని అన్నారు. హింద

మిగతా 2 లో

మార్పు కోసం ...
మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# యువత చైతన్యదీప్తిగా సాగాలి !

చాలామంది యువతలో ఆత్మస్థయిర్యం ఉండడం లేదు. ఉద్యోగం రాలేదనో..ప్రేమించిన అమ్మాయి కాదన్నదనో..చదవుకు డబ్బులు లేవనో..ఇలా ఆత్మన్యూనతతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చిన్నిచిన్న కారణాలతో పెద్దదైన జీవితాన్ని కోల్పోతున్నారు. ఈ ప్రపంచం విశాలమైనది. చిన్నచిన్న విషయాలకు కుంగిపోతే పెద్ద లక్ష్యాలను సాధించలేం. అలాంటి వారు వివేకానందను స్ఫూర్తిగా తీసుకో వాలి. చిన్న వయసులోనే ఎన్నో విజయాలు సాధించిన ఉదాత్తమూర్తి స్వామి వివేకానంద. ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచిన మహనీయుడు ఆయన. నేటి యువతకు స్వామి వివేకానంద బోధనలు అనురణీయం. నిర్వీర్యమై, నిరాశా నిస్పృహలో కొట్టుమిట్టా డుతున్న యువత మేల్కోవాలి. భారత దేశంలోఎందరో మహానుభావులు అప్పుడప్పుడూ తళుక్కున మెరిసి జాతిని మేల్కొలిపారు. సమాజాన్ని రుజువర్తనలో పెట్టే ప్రయత్నాలు చేశారు. ఆ తరవాత వారి అడుగు జాడల్లో నడిచి దేశాన్ని ముందుకు తీసుకుని వెళ్లిన వారూ ఉన్నారు. అలాంటి మహానుభావుల్లో స్వామి వివేకానందుడు అగ్రగణ్యుడు అని చెప్పక తప్పదు. వివేకానందుడు హిందూసమాజ పునరుజ్జీవ నానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి చేసిన కృషి అనన్య సామాన్యం. ఆయన బోధనలు ఇప్పుడు ప్రపంచ మానవాళి అనుసరిస్తూ ముందుకు సాగుతోంది. నిరాశలో కూరుకుపోయిన నేటియువత మేల్కో వాలి. జాతిని జాగృతం చేసే బాధ్యతను తీసుకోవాల్సి ఉంది. వివేకానందుడు ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. విచ్ఛిన్న కర శక్తుల ప్రాబల్యం పెరుగుతున్న క్రమంలో దేశాన్ని జాగృతం చేయాల్సిన అవసరం ఇప్పుడే ఉంది. తమకోసం..తమవారి కోసం ..ఈ దేశంకోసం వారు నడుం బిగించాల్సి ఉంటుంది. దేశాన్ని రక్షించుకో వాల్సిన అవసరం మేరకు అడుగులు వేయాలి. స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలి. జాతిని జాగృతం చేసి దేశ ఐక్యతకు నడుంబిగిస్తేనే ..నవశకం ఆరంభం కాగలదని గుర్తించాలి. మహాత్ముల జీవితాలను చదవి ఉత్తేజితం కావాలి. ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు.. అంటాడు స్వామి వివేకానంద.. ఆయన మాటలన్నీ ప్రేరణకు స్ఫూర్తిగా నిలిచేవే. భారతదేశాన్ని చదవాలంటే వివేకానందుణ్ని చదివితే చాలు. రామకృష్ణ పరమహంస వద్ద నాలుగేళ్ల శుశ్రూషలో నరేంద్రుడు నేర్చుకున్న ఆదర్శాలే తరవాత అతడిని మహనీయుడిగా తీర్చిదిద్దాయి. సంపద సృష్టికర్తలైన శ్రామికులే ఈ దేశ ఆశాకిరణాలని స్వామి వివేకానంద ఆనాడే చెప్పారు. 18, 19 శతాబ్దాల్లో స్తబ్ధమైన భారతీయ సమాజాన్ని మేల్కోల్పడానికి రాజారామ్ మోహన్‌రాయ్, కేశవచంద్రసేన్, దయానంద సరస్వతి సారథ్యంలో కొనసాగిన సంస్కరణోద్యమాన్ని వివేకానందుడు గొప్ప ముందడుగు వేయించాడు. అనేక ప్రాచీన చింతనా ధోరణులను స్ఫూర్తిగా తీసుకొని స్పష్టమైన దృక్పథంతో కార్యాచరణతో జ్ఞాన విప్లవాన్ని వివేకానందుడు ఆరంభించాడు. వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం, సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవాత్మక భావాలు ఇప్పటికీ అనుసరణీయంగా ఉన్నాయి. మృత ప్రాయంగా ఉన్న వ్యవస్థకు కొత్త ఊపిరిపోసి, కొత్త నెత్తురు ఎక్కించిన పునరుజ్జీవన, జాతీయోద్యమ, విప్లవోద్యమ కేంద్ర స్థానమైన బెంగాల్ మాగాణంలో ఉద్భవించిన మేధావి వివేకానందుడు. మనషిలో నిగూఢమై ఉన్న పరిపూర్ణ త్వాన్ని వ్యక్తం చేయించేది విద్య అని వివేకానందుడు నిర్వచించాడు. జీవితాన్ని నిర్మించడమూ, సద్గుణ సంపన్నులైన మనుషులను రూపొందించడమూ విద్య ఆశయాలుగా ఆయన పేర్కొన్నాడు. విద్యలో సమాన అవకాశాలను కల్పించిన ప్రాచీన నలంద, తక్షశిల, విక్రమశిల, వల్లభి విద్యలయాల సుసంపన్న సంప్రదాయాన్ని పునఃప్రతిష్టింప చేయాలని, ప్రభుత్వము, పౌరసమాజం విద్యను అందించడమే ప్రథమ కర్తవ్యంగా చేపట్టాలని ప్రజలను చైతన్యవంతం చేశాడు. ఆ నాటి సమాజంలో వ్యవస్థీకృతమైన రుగ్మతలను ఎదిరించడం సంస్కరించడం వంటి వివేకానందుడి విప్లవాత్మక భావాలు ఇప్పటికీ ప్రాసంగికతను కలిగివున్నాయి. పునరుద్ధరణవాద, తిరోగమన, విచ్ఛిన్నకర శక్తుల, సామాజిక బాధ్యత లేని పెట్టుబడి దారీ శక్తుల ప్రాబల్యంతో పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకానందుని కృషిని కొనసాగించడమే మార్గం. దేశం పరాయిపాలన నుంచి విముక్తం అయ్యాక స్వార్థ రాజకీయ శక్తుల చేతుల్లో ఓడిపోతోంది. ఈ క్రమంలో యువత బాగా ఆలోచించాలి. పేదరికం, అశాంతి, అసహనం నెలకొన్న ప్రస్తుత సమాజాన్ని మానవత్వం వైపు మళ్ళించడానికి వివేకా నందుని కృషిని కొనసాగించడమే మార్గంగా ఎంచుకోవాలి. పేదవాని కష్టంతో పైకి వచ్చిన పాలకులు.. వారి బాగోగులను పట్టించుకోవడం లేదు. ఎప్పుడో వివేకానందుడు ఇలాంటి వన్నీ తన ప్రసంగాలతో ప్రపంచాన్ని ఉర్రూత లూగించారు. ఎంతో తత్వజ్ఞానం పొందిన స్వామి వివేకానంద మనలో ఉన్న జాడ్యాన్ని తొలగించి... ఉత్తేజితం చేసి ప్రేరణ కల్పించడానికి పుట్టిన ఓ మహాయుగకర్తగా భావించాలి. ప్రతి మతంలోను,ప్రతి సిద్ధాంతంలోను, ఎంతో కొంత మంచి వుంటుంది. సోదరప్రేమ గురించి ప్రసంగాలు మాని, ఆ ప్రేమను కార్యరూపంలో ప్రదర్శించండని పిలుపును ఇవ్వడమే కాదు.... ఆచరించి చూపాడు. వివేకానందుడు ప్రవచించిన మార్గం ఎప్పటికీ అనుసరణీయమే. దరిద్ర నారాయణసేవే పరమధర్మమని వివేకానందుడు అంటారు. మానవాళికి చైతన్య దీప్తిగా స్వామి వివేకానంద విశ్వవిఖ్యాతి పొందినాడు. కర్మ, భక్తి, రాజ, జ్ఞాన యోగాలపై ఆయన చేసిన రచనలు ఆత్మశక్తిని వెలికితీసే ఆయుధాలు. గాంధీలాంటి అహింసా మూర్తులకూ, సుభాష్ చంద్రబోస్, అరవింద్ ఘోష్, జతిన్‌దాస్ లాంటి అతివాదులకూ వివేకానందుడు స్ఫూర్తిగా నిలిచారు. అలాంటి బాటలో మనమెందుకు నడవకూడదన్న ఆలోచన చేయాలి. ప్రాచీన కాలపు గ్రీసులో సోక్రటీసు గొప్ప గురువు. ప్లేటో గొప్ప శిష్యుడు. గురువంటే రామకృష్ణుడు. శిష్యుడంటే వివేకానందుడు అలా ఉద్భవించారు. ప్రజలు విద్యకు, విజ్ఞానానికి దూరంగా మూఢవిశ్వాసాలకు ,దారుణ సాంఘిక దురాచార కబంధహస్తాల్లో నలిగి పోవడం చూడలేక చైతన్యదీప్తి రగిలించాడు.భారతీయ మూలాల నుండి నిజమైన వేదాంత దృక్పథాన్ని రూపొందించి, జాతిమత పరమైన అన్ని రకాల అధిపత్యాలను, రూపుమాపే ప్రజాస్వామిక సిద్ధాంతంగా మార్చాడు. 1893లో చికాగో నగరంలో ప్రపంచ మత సదస్సుకు హాజరై భారతీయ తత్వసారాన్ని అద్భుత రీతిలో తెలియజేసి, ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు.

# వివేకానంద స్ఫూర్తితో రామకృష్ణ మఠం

## -విద్యారంగంలో ఎందరికో ఆదర్శం-స్వామి బోధమయానంద వెల్లడి

హైదరాబాద్,జనవరి11 (మరో ఉదయం):

మానవుని నైతిక, ధార్మిక ప్రవర్తనే కీలకమని వివేకానందుడు చెప్పారు. యువతను జాగృతం చేసి, వారిలో ఆత్మస్థయిర్యాన్ని నింపి ముందుకు నడిపిన వారిలో స్వామి వివేకానంద అగ్రగణ్యుడు. యువత రాన్ని ప్రేరేపించిన మహాశక్తి, గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని హైదరాబాద్ రామకృష్ణమఠం స్వామి బోధమయానంద అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం ఇప్పుడు విద్యార్థులకు ఆలంబనగా నిలిచింది. ఎన్నో రంగాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఇంగ్లీష్‌తో పాటు ప్రపంచ భాషల్లో ఇక్కడ ఉచిత శిఓణ పొందే వీలుంది. అనేక రంగాల్లో కోర్సులను ప్రవేశ పెట్టి యువతను సన్మార్గంలో నడిచేలా చేస్తున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు ఇప్పుడు విదేశాల్లో స్థిరపడ్డారు. పతనం నుంచి ఈ ప్రపంచాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి వివేకానందుడు ప్రపంచాన్ని చైతన్యవంతం చేయటానికి ప్రయత్నించారు. విలువల దార్శనికతతో సమాజాన్ని ఉన్నతస్థితికి తీసుకొనిపోలేకపోతే భౌతిక సంపద తెచ్చిపెట్టే ప్రగతి పతనం వైపు దారితీస్తుంది. అందుకే భౌతికవాదానికి కొనసాగింపుగా ఆధ్యాత్మికత అవసరమని వివేకానంద భావించారని వివరించారు. మన మత వ్యవస్థలను హేతుబద్ధమైన, చైతన్యశీలమైన వేదాంతపు తర్కంతో విప్లవీకరించారు.అందుకే వివేకానందుడు చోదక శక్తిగా నిరంతరం యువతకు మేలుకొలుపుగా ఉంటాడు. గొప్ప అవకాశాలే వస్తే ఏమి చేతకాని వారు కూడా ఏదో గోప్ప సాధించ వచ్చు. కానీ ఏ అవకాశాలూ లేనప్పుడు కూడా ఏదైనా సాధించాలనే పట్టుదల ఉన్నవారే గొప్పవారు కాగలుగుతారు. ఇలాంటి కోవలోకి స్వామి వివేకానంద వస్తారు. అనంత శక్తి, అపారమైన ఉత్సాహం, అమేయ సాహసం, అఖండ సహనం ఇదే మనకు కావలి. వీటితోనే ఘనతను సొంతం చేసుకోగలం. వెనక్కి చూడకండి ముందడుగే వేయండి. అన్న సూక్తిని పాటించేలా జనాన్ని జాగృతం చేసిన మహనీయుడాయన. అన్నింటికి మించి పట్టుదలే మనిషిని మనీషిగా మారుస్తుందని ఉద్బోధిస్తాడు. దైవ విశ్వాసం కంటే మానవ విశ్వాసం ముఖ్యమని బోధిస్తాడు. ముక్కోటి దేవతలలోనూ నమ్మకమున్నా నీలో నీకే విశ్వాసం లేకపోతే నీకు ముక్తి లేదంటాడు. ఆయన భావజాలంతో సాగుతున్న జాతిపునర్నిర్మాణ కార్యంలో పాల్గొని రామకృష్ణ మఠం లాంటి సంస్థలు, వ్యక్తులు ఇప్పటికీ నిరంతరంగా శ్రమిస్తున్నాయి. భారతదేశంలో వేల సంవత్సరాలనుండే ఒక మనిషి జీవితానికి లక్ష్యం చతుర్విధ పురుషార్థాలుగా ధర్మం, అర్థం, కామం, మోక్షం అని చెప్పారు. భౌతికసుఖాలు, సంపదలు వద్దనలేదు. అందులోనే మునగకుండా సత్యాన్వేషణలో మోక్ష సాధనకు కృషిచేయాలని చెప్పారు. వివేకానందుని వ్యక్తిత్వాన్ని, సందేశాన్ని సామ్యవాద దేశాలు కూడా ప్రస్తుతించాయి. రష్యా, చైనాలలో వివేకానందుని 120వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. సామాజిక పరివర్తన అనే ఇంజనుకు తగిన ఇంధనం వేదాంతమేనని వివేకానందుని స్పష్టమైన అభిప్రాయం. ఆయన సామాజిక చింతనలో మరో స్పష్టత 'జాతీయ సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థానంలో ఉన్న వారిని పడగొట్టటం కాదు, దిగువన ఉన్న వారిని ఉన్నతస్థితికి తీసుకొనివెళ్ళటం అన్నదే స్వామి లక్ష్యం. హిందుత్వంపై వివేకానంద గర్వ్‌సే కహో హమ్ హిందూ హై అని చెప్పారు. అలా చెబితే వేల సంవత్సరాల మన మహాపురుషుల పరంపర, చరిత్ర, సంస్కృతులు మనకు గుర్తువస్తాయి. వివేకానందుడు హిందూ సమాజ పునరుజ్జీవనానికి, సాంస్కృతిక జాతీయవాదాన్ని శక్తిమంతం చేయటానికి కృషి చేశారు. ఆయన ఒక ఆధ్యాత్మిక వేత్త, దార్శనికుడు, సామాజిక పరివర్తకుడు. వివేకానందునికి సత్యసిద్ధాంతమైన వేదాంతం ముఖ్యం. 'ఈ దేశం బాగుపడాలంటే జనసామాన్యాన్ని జాగృతపరచాలి. మన జాతి చేసిన అతిపెద్ద పాపం జన సామాన్యాన్ని నిర్లక్ష్యం చేయడం. వారిని ఎదగనిస్తే సమాజం బాగుపడు తుంది. వారికి సకారాత్మకమైన విద్య నందిస్తూ జాగృతం చేయటం మనందరి కర్తవ్యమని' వివేకానందుడు చెప్పేవారు. అందుకే 'దరిద్రదేవోభవ' అన్నది ఆయన మంత్రమయ్యింది. వివేకానందుడు సాంస్కృతిక జాతీయవాదానికి పెద్దపీట వేసాడని బోధమయానంద వివరించారు. స్వామి బోధనల మేరకు హైదరాబాద్ మఠం విశేషంగా కృషి చేస్తోందని అన్నారు. అనేక రంగాల్లో విశేషంగా సేవలు అందిస్తోంది.

# రామకృష్ణ సమాధే మఠంగా మార్పు నేటికీ ప్రపంచ ప్రఖ్యాత మఠంగా సేవలు

కోల్‌కతా,జనవరి11(మరో ఉదయం):

రామకృష్ణ పరమహంస చనిపోయిన తరువాత ఆయన శిష్యులందరూ కలిసి బరనగూర్‌లోని ఒక అద్దె ఇంట్లో నివాసం ప్రారంభించారు. ఆ ఇల్లు చాలా పాతది అయినప్పటికీ నగరం

రణగొణ ధ్వనులకు చాలా దూరంగా గంగానది ఒడ్డున ఉండేది. అక్కడి నుండి రామకృష్ణుల వారి సమాధి చాలా దగ్గరగా ఉండేది. అక్కడే రామకృష్ణ మఠం స్థాపించడం జరిగింది. అక్కడున్న యువసన్యాసులకు రెండే లక్ష్యాలు ఉండేవి. ప్రజలకు సేవ చేయడం, ముక్తిని సాధించడం. కొద్ది మంది యువకులు తమ కుటుంబాల్ని వదిలిపెట్టి సన్యాసులుగా మారారు. నరేంద్రుడు కూడా సన్యాసిగా మారి ఆ మఠానికి నాయకుడయ్యాడు. ఆ యువ సన్యాసులు తిండి, బట్ట గురించి పెద్దగా ఆలోచించేవారు కాదు. ఉపవాసం ఉన్నపుడు కూడా తమ చదువును ధ్యానాన్ని నిర్లక్ష్యం చేసేవారు కాదు. నరేంద్రుడు వారికి సంస్కృతాన్ని బోధించేవాడు. అక్కడికి విచ్చేసే సందర్శకులకి గురువుగారి బోధనలను విడమరిచి చెప్పేవాడు. నరేంద్రుడు సన్యాసం స్వీకరించి వివేకానందుడిగా మారాడు. భారతదేశం అతని గృహమైంది. ఇక్కడి ప్రజలు అతని సోదర, సోదరీమణులయ్యారు. దురదృష్టవంతులైన తన సోదరుల కన్నీళ్ళు తుడవడం అతనికి ఎంతో ఆనందాన్ని కలిగించే పని. దేశమంతా పర్యటించాడు. తనకున్న ఆస్తి అంతా ఒక కాషాయ వస్త్రము, ఒక కమండలము, శిష్యగణం మాత్రమే. ఈ పర్యటనలో అతను ఎన్నో పుణ్యక్షేత్రాలను సందర్శించాడు. దారి మధ్యలో గుడిసెల్లోనూ, సత్రాలలోనూ నివసించేవాడు, కటిక నేలమీదనే నిద్రించేవాడు. అనేక మంది సాధువుల సాంగత్యంలో గడిపాడు. ఆధ్యాత్మిక చర్చలతో, పవిత్ర కార్యాల గురించిన చర్చలతో సమయం గడిపేవాడు. చాలా దూరం కాలినడకనే నడిచేవాడు. ఎవరైనా దయ తలిస్తే ఏదైనా వాహనంలో ఎక్కేవాడు. ఆళ్వార్ దగ్గర కొద్ది మంది ముస్లింలు కూడా ఆయనకు శిష్యులయారు. ఎవరైనా రైలు ప్రయాణానికి టిక్కెట్టు కొనిస్తేనే రైలులో ప్రయాణం చేసేవాడు. చాలాసార్లు తన దగ్గర డబ్బులేక పస్తుండాల్సి వచ్చేది. మైసూరులో స్వామికి దివాను శేషాద్రి అయ్యర్ , మైసూరు మహారాజా వారితో పరిచయం ఏర్పడింది. పండితుల సభలో స్వామిజీ సంస్కృతం లో చేసిన ప్రసంగం మహారాజా వారిని ముగ్ధుల్ని చేసింది. భారతదేశం వివిధ మతాల, వివిధ తత్వాల సమ్మేళనం. పాశ్చాత్యులు విజ్ఞానశాస్త్రంలో మంచి పురోగతి సాధించారు. ఈ రెండు కలిస్తే మానవజాతి మంచి పురోగతిని సాధించగలదు. కాబట్టి నేను అమెరికా వెళ్ళి అక్కడ వేదాంతాన్ని వ్యాప్తి చెయ్యాలను కుంటున్నాను అని స్వామీజీ మైసూరు మహారాజాతో అన్నాడు. అయితే ఆ ఖర్చులన్నీ నేనే భరిస్తానన్నాడు. మాహారాజా. స్వామిజీ ఆయనకు కృతజ్ఞతలు తెలిపి సమయం వచ్చినపుడు తప్పకుండా ఆయన సహాయం తీసుకుంటానని చెప్పి సెలవు తీసుకున్నాడు. తరవాత స్వామిజీ భాస్కర సేతుపతి పరిపాలిస్తున్న రామనాడును సందర్శించాడు. అక్కడి రాజు స్వామిజీని మిక్కిలి గౌరవించాడు. మీరు అమెరికాలో జరగబోవు సర్వమత సమ్మేళనానికి తప్పకుండా హాజరవాలి. అందుకయ్యే ఖర్చంతా నేను భరిస్తాను అన్నాడు. దానిని గురించి తప్పకుండా ఆలోచిస్తానని ఆయనకు మాట ఇచ్చి అక్కడి నుంచి రామేశ్వరానికి వెళ్ళి చివరకు కన్యాకుమారి చేరుకున్నాడు. కొద్ది దూరం ఈదుకుంటూ వెళ్ళి ఒక రాయి మీద కూర్చున్నాడు. పాశ్చాత్య దేశాలకు వెళ్ళి అక్కడ భారతదేశపు ఆధ్యాత్మిక విలువల్ని వారికి వివరించడం తన ప్రథమ కర్తవ్యంగా పెట్టుకున్నాడు. తరువాత స్వదేశానికి తిరిగి వచ్చి నిదురపోతున్న భారతజాతిని మేల్కొలపాలనుకున్నాడు. అతని ప్రయాణానికి ఖర్చుల నిమిత్తం దేశం నలుమూలల నుంచీ విరాళాలు వచ్చి పడ్డాయి. కానీ అతడు మాత్రం తన ప్రయాణానికి ఎంత కావాలో అంతే స్వీకరించాడు. మిగిలిన ధనాన్ని దాతలకు తిరిగి ఇచ్చివేశాడు. అతను ఎక్కిన నౌక బొంబాయి తీరం నుంచి 1893, మే 31వ తేదీన బయలు దేరింది. చికాగోలో ఆయన చేసిన ప్రసంగం తరవాతనే స్వామి గొప్పతనం ప్రపంచం గుర్తించింది.

మొదటిపేజీ తరువాయి

# హిందూ వ్యతిరేకతను చాటుకున్న కాంగ్రెస్

అని మండిపడ్డారు. పార్లమెంట్ సమావేశాలు, ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ బహిష్కరిస్తోందన్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న నాయకత్వం కాంగ్రెస్ ది అని విమర్శించారు. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలంటే కాంగ్రెస్‌కు గౌరవం లేదన్నారు. హిందుత్వ వ్యతిరేక ధోరణిని కాంగ్రెస్ మరోసారి బయటపెట్టుకుందన్నారు. అధికారమే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించటం దుర్మార్గమని కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ దృక్పథంతో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రణమ్ ముఖర్జీకి భారతరత్న ఇవ్వడాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని అన్నారు. హిందువులకు సంబంధించిన ప్రతీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ రాజకీయం చేస్తోందని విమర్శించారు. అయోధ్య కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీ వితండవాదం చేసిందన్నారు. సనాతన ధర్మాన్ని క్యాన్సర్‌తో పోల్చి.. కాంగ్రెస్ పార్టీ దిగజారిపోయిందన్నారు. 1947లో సోమనాథ్ దేవాలయానికి వెళ్ళొద్దని .. అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌కు నెహ్రూ లేఖ రాశారని గుర్తుచేశారు. అయోధ్య రామమందిరం జాతికి సంబంధించిన కార్యక్రమమని స్పష్టం చేశారు. రామాలయం ప్రారంభోత్సవానికి ఫాస్టర్లు, ముస్లిం మత పెద్దలు హాజరవుతున్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# అయోధ్య అందరి కార్యక్రమం

కొందరు వ్యాఖ్యానించడం దురదృష్టకరమని అన్నారు. గురువారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు బహిష్కరించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాముడి చెంతకు రావడానికి అందరూ అర్హులేనని అన్నారు. రాజకీయంగా ముడపెట్టి కాంగ్రెస్ తన సంకుచిత ధోరణిని చాటుకుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ చెప్పిందని.. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై విచారణ ఎందుకు జరిపించడం లేదని ప్రశ్నించారు.కేవలం మేడిగడ్డ బ్యారేజీపైనే ఎందుకు జ్యూడిషియల్ విచారణ అడుగుతున్నారని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం కోరితే సీబీఐ విచారణ జరిపించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ తీరు బీఆర్ఎస్ నేతల అవినీతిని కప్పిపుచ్చేలా ఉందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ కోరాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

# ఓడిపోయాం

ఆరు గ్యారెంటీలు అన్నారు. కానీ 420 హమీలిచ్చారు.కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను కూడా తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు ఇవ్వలేదు అని తప్పుడు ప్రచారం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపంచారు. తొమ్మిది న్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. అంతేకాదు దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేము ఏనాడు చెప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు.దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73శాతం జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. 29 లక్షల ఫించన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదని గుర్తు చేశారు. దేశంలో అందరికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమే కానీ ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంలో విఫలమయ్యాం. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే మేమే గెలిచే వాళ్లం అన్నారు. స్థానిక సంస్థల నుంచి మెదలుకొని, అసెంబ్లీ దాకా బలమైన నాయకత్వం మనకున్నది. బలమైన ప్రతిపక్షం మనది. అన్నిటికి మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు మనకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలే మన గెలుపునకు సోపానం కావాలన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేనివాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం.

# స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అవార్డులు

న్యూఢిల్లీ,జనవరి11(మరో ఉదయం):

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అవార్డుల పంట పండింది. అఖిలభారత స్థాయిలో నాలుగు ర్యాంకులను రాష్ట్రం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షన్ 2023లో ఏపీ నాలుగు జాతీయ అవార్డులు, ఒక రాష్ట్ర స్థాయి అవార్డు గెలుచుకుందన్నారు. దక్షిణ భారత దేశంలో క్లీన్ సిటీలలో ఏపీ నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు. జాతీయ స్థాయిలో గుంటూరుకు ఆలిండియా 2వ ర్యాంకు, గ్రేటర్ విశాఖపట్నంకు ఆలిండియా 4వ ర్యాంక్, విజయవాడకు ఆలిండియా 6వ ర్యాంక్, తిరుపతికి ఆలిండియా 8వ ర్యాంకు వచ్చిందని తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీకి క్లీన్ సిటీ ఆఫ్ ఏపీ అవార్డు వచ్చిందని చెప్పారు. వైఎస్ జగన్ ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి చేస్తున్న కృషికి ఈ అవార్డులు చిహ్నమన్నారు. సీఎం వైఎస్ జగన్ క్లీన్ ఏపీ (క్లాప్) ప్రోగ్రాం సక్సెస్ అయ్యిందన్నారు. తడి, పొడి చెత్తను సమర్ధంగా నిర్వహణ జరుగుతోందని మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.

# ఆంధ్రా ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు

## సంక్రాంతి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు

## నగరాన్ని వీడుతున్న ప్రజలు

హైదరాబాద్,జనవరి11(మరో ఉదయం):


సంక్రాంతి పండుగొచ్చిందంటే దేశంలో ఏపీ వాళ్లు ఎక్కడ ఉన్నా.. సొంతూళ్లకు పయనం అవుతారు. రెండు మూడు నెలల ముందు నుంచే ఇందుకు సన్నద్ధం అవుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతి పెద్ద పండుగ సంక్రాంతి కావడంతో ఇప్పటి నుంచే అక్కడికి తరలి వెల్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఆర్టీసీ కూడా ఇదే అదనుగా ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది. వివిధ ప్రాంతాలకు అనుగుణంగా లగ్జరీ బస్సులను తెలంగాణ ఆర్టీసీ అధికారులు అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ కు చెందినవాళ్లు ఎక్కువగా సెటిల్ అయ్యి ఉండటంతో.. ఎక్కువగా జంట నగరాల నుంచి ఏపీకి పయనం అవుతుంటారు. ఈ పండగ సీజన్ దగ్గర పడటంతో ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.. ఈ సంక్రాంతి పండుగకు ఒక్క విశాఖ మీదుగా లక్షన్నర మంది ప్రయాణికులు.. తమ గ్రామాలకు వెళ్తారని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా బస్సులను సిద్ధం చేస్తున్నారు. ఉత్తరాంధ్ర వాళ్లు ఎక్కువగా హైదరాబాద్ లో సెటిల్ కావడంతో.. హైదరాబాద్ నుంచి విశాఖకు ప్రత్యేక బస్సులను నడిపేందుకు రంగం సిద్ధం చేశారు. హైదరాబాద్ తో పాటు బెంగళూరు, చెన్నై నుంచి కూడా ప్రయాణికులు వస్తారని భావిస్తున్నారు. అవసరమైతే అదనపు బస్సులు కూడా వేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇప్పటికే ఆన్ లైన్ లో టిక్కెట్ల విక్రయం ప్రారంభమైంది. ఆర్టీసీ కాంప్లెక్సులోని ప్రత్యేక కౌంటర్లలో టిక్కెట్లు జారీ చేస్తున్నారు. విశాఖ నుంచి విజయనగరం, బొబ్బిలి, పార్వతీపురం, శ్రీకాకుళం, టెక్కలి, ఇచ్ఛాపురం ప్రాంతాలకు అదనపు బస్సులు ఏర్పాటు చేశారు. అయితే సరైన సమయంలో బస్సులు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందంటున్నారు ప్రయాణీకులు. సమయానికి ఆర్టీసీ బస్సులు రాక.. ప్రైవేట్ బస్సులు దోపిడీకి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న అదనపు బస్సులతో ఆదాయం కూడా పెరిగిందన్న భావనలో ఆర్టీసీ ఉంది. పండగమీద మమకారంతో పలువురు ఉద్యోగులు ఆంధ్రాప్రాంతానికి చేరుకుంటున్నారు. సొంత వాహనాలు ఉన్న వారితో దిగుతున్న వారితో ఆంధ్రా జిల్లాల్లో సందడి కనిపిస్తోంది. శని, ఆది వారాలు ఎలాగూ సెలవులు ఉంటాయి కాబట్టి మూడు రోజులు సొంతూరిలో గడపచ్చనుకున్న వారు చేరుకుంటున్నారు. పండుగ వేళల్లో జిల్లాలకు వచ్చే వారి సంఖ్య అధికంగా ఉంటుంది.

# కాంగ్రెస్‌లో అప్పుడే కుమ్ములాట

## -హామీలు నెరవేర్చే పరిస్థితి లేదు: కడియం-బిఆర్ఎస్‌ను టిఆర్ఎస్‌గా మార్చాల్సిందేనా?

హైదరాబాద్,జనవరి11 (మరో ఉదయం):

కాంగ్రెస్ పార్టీలో అప్పుడే కుమ్ములాటలు మొదలయ్యాయని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తానే రెండో స్థానం అంటున్నాడు. 2028లో బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సీఎం పదవి రాలేదని ఆయన భార్య వాపోతున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా మారిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చే పరిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్‌లో కేటీఆర్, హరీశ్ రావు కృష్ణార్జునులని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అగ్ర నాయకత్వం అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. దళితబంధు పథకాన్ని ఆపటం సరికాదని హితవు పలికారు. ఇప్పటికైనా లబ్దిదారులకు పథకాన్ని వర్తింపజేయాలని ఆయన సూచించారు. హామీలు నెరవేర్చే పరిస్థితి ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీ పేరును మార్చడంపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారిన తెలుస్తోంది. బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీ పేరును తిరిగి టిఆర్ఎస్ మార్చాలని సూచించారని అంటున్నారు. పార్టీ అంతర్గత సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. కార్యకర్తలంతా అందుబాటులో ఉండి పార్టీని బలోపేతం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఎన్నికలకు ముందు, కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి అడుగు పెట్టాలనే నేపథ్యంలో జాతీయ ఫ్రంట్‌లో మరింత ఆకర్షణను కలిగి ఉండటానికి టిఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి) పార్టీకి బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) అని పేరు పెట్టారు. కానీ యాదృచ్ఛికంగా, జాతీయ రాజకీయాలు కలలు కన్న పార్టీ తెలంగాణలోనే అధికారాన్ని కోల్పోయింది. ఇప్పుడు ఆ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చాలని బీఆర్ఎస్ నుంచి అంతర్గతంగా కలకలం రేగుతోంది. వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిఆర్ఎస్ క్యాడర్ స్థానిక నాయకత్వాలతో వరస సమావేశాలు నిర్వహిస్తోంది. సమావేశానికి అధ్యక్షత వహించిన బిఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభిప్రాయాన్ని



సేకరించి పార్టీ ఉన్నతాధికారులకు తెలియజేశారు. బిఆర్ఎస్‌ను తిరిగి టిఆర్ఎస్‌లోకి మార్చాలనే డిమాండ్ పెరుగుతోందని కడియం హైకమాండ్‌కు తెలిపినట్లు సమాచారం. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని కూడా చెప్పాడు. తెలంగాణ రాష్ట్ర సమితి స్థానికంగా పాతుకుపోయిందని కడియం మీడియాతో పేర్కొన్నారు.

## కర్నాటక నుంచి అయోధ్యకు 11 ప్రత్యేక రైళ్లు
## 31 నుంచి ఐఆర్‌సిటిపి ప్రత్యేక ఏర్పాట్లు
## అయోధ్యకు సైకిల్‌పై బీదర్ యువకుల బృందం

బెంగళూరు,జనవరి11(మరో ఉదయం):

అయోధ్యలో నిర్మించిన చారిత్రాత్మక రామాలయాన్ని దర్శించుకునే భక్తుల కోసం రాష్ట్రం నుంచి 11 ప్రత్యేక రైళ్లు ఫిబ్రవరి నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీరామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠ ఈనెల 22న జరగనుంది. బాలరామ (రామలల్లా) విగ్రహాలకు పూజలు చేసి రామమందిరాన్ని దర్శించుకునేందుకు కోట్లాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్రం నుంచి 11 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తున్నారు. కర్ణాటక - గోవా నుంచి రెండు రైళ్లు బయల్దేరనుండగా, కర్ణాటక నుంచి అయోధ్యకు నేరుగా మిగిలిన 9 రైళ్లు సంచరించనున్నాయి. ఈనెల 31 తర్వాత ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) ఆన్‌లైన్ ద్వారా టికెట్లను బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ మినహా నేరుగా టికెట్లు విక్రయించే వెసులుబాటు ఉండదు. అయోధ్యలో రైళ్లు నిలిపేందుకు అనుగుణంగా ఏ రాష్ట్రం నుంచి ఎన్ని రైళ్లు సంచరించాలో నిర్ణయించారు. ఈ మేరకు కర్ణాటక నుంచి 11 రైళ్లకు అవకాశం లభించనుంది. రామమందిర ప్రారంభాన్ని తిలకించేందుకు వినూత్నంగా ప్రయాణించాలని భావించిన బీదర్ జిల్లా యువకుల బృందం సైకిళ్లపై బయల్దేరింది. డిసెంబరు 25న బయల్దేరిన ఈ బృందం జనవరి 22 నాటికి అయోధ్యకు చేరనుంది. రాముడిపై భక్తితో బీదర్‌లోని చిద్రి రోడ్డుకు చెందిన హనుమాన్ సేవా యువబృందం ఈ యాత్రకు బయలుదేరింది. వీరు 1300 కిలోమీటర్ల దూరాన్ని సైకిళ్లపై ప్రయాణించనున్నారు. బయల్దేరినవారిలో అజయ్‌శర్మ, విజయ్‌శర్మ, ఉదయ్‌శర్మ, భవనేశ్, అంబరీశ్, జగదీశ్, విష్ణు, అభిషేక్, సాయినాథ్ ఉన్నారు. వారణాసికి వెళ్లి కాశీ విశ్వనాథుడుని దర్శించుకుని అయోధ్యకు వెళతారు. ప్రస్తుతం వీరు మధ్యప్రదేశ్ రాష్ట్రం అమర్‌పఠాన్ ప్రాంతంలో వెళుతున్నారు.

ఇప్పటికే 850 కిలోమీటర్ల మేరకు సైకిల్ సవారీ చేశారు. ఈ మేరకు అజయ్‌శర్మ, విజయ్‌శర్మ బుధవారం బీదర్‌కు చెందిన మీడియాతో ఫోన్‌లో మాట్లాడుతూ ప్రయాణం సజావుగా సాగుతోందని, అయితే చలి, మంచు ఎక్కువగా ఉన్నందున కొంత ఇబ్బందికరంగా ఉందని, అయినా ప్రయాణం సాగుతోందని తెలిపారు.

# అయోధ్యలో 16నుంచి ప్రతిష్ఠాపన కార్యక్రమాలు

## 12వ తేదీ నుంచి అతిథులకు కానుకలు

అయోధ్య,జనవరి11(మరో ఉదయం):

అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. 22వ తేదీన ప్రధాని మోదీ ప్రాణప్రతిష్ట చేస్తారు. 11 వేల మంది అతిథులకు రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ స్వయంగా ఆహ్వానించింది. రామ మందిరాన్ని నిర్మించిన కూలీలు కుటుంబ సభ్యులతో హాజరవుతారని ట్రస్ట్ ప్రకటనలో తెలిపింది. అయోధ్యకు వచ్చే అతిథులకు12వ తేదీ శుక్రవారం నుంచి సనాతన్ సేవా న్యాస్ కానుకలను అందజేయనుంది. రెండు బాక్సుల్లో గిఫ్ట్ ఉంటాయి. ఒకదానిలో ప్రసాదం, బేసన్ లడ్డు, తులసీ ఆకులు ఉంటాయి. మరో బాక్స్‌లో రామాలయ నిర్మాణ సమయంలో తీసిన మట్టి, సరయు నదీ నీరు, మెమోంటో ఉంచారు. ఇత్తడి ప్లేట్, వెండి నాణెం కూడా ఉన్నాయి. రెండు గిఫ్ట్ బాక్సులను ఒక బ్యాగులో ఉంచారు. శ్రీరాముడిని దర్శించుకున్న తర్వాత అతిథులకు కానుకలను అందజేస్తారు. అయోధ్యకు భారీగా భక్తుల రావడంతో ఆధ్మాత్మిక శోభ సంతరించుకుంది.అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. జనవరి 14న మకర సంక్రాంతి తర్వాత రామ్ లల్లా ప్రతిష్ఠాపన ప్రక్రియను ప్రారంభించి, 10 రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ ట్రస్టు నిర్ణయించింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు నాలుగు వేల మంది సాధువులు, 2,500 మంది ప్రముఖులు హాజరుకానున్నారు. జనవరి 22న పవిత్ర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగనుంది. 23 నుంచి సాధారణ ప్రజలకు శ్రీరాముడి దర్శన భాగ్యం కల్పించనున్నారు.

# సరిహద్దు జిల్లాల్లో పందాల జోరు

## అటువైపు నుంచి వచ్చి ఇక్కడ ఏర్పాట్లు
## లోపాయకారిగా సాగుతున్న ఒప్పందాలు

ఖమ్మం,జనవరి11(మరో ఉదయం):

ఏటాజిల్లాలో కోడిపందాల నిర్వహణ ఏటా చాటుమాటుగా సాగుతూనే ఉన్నాయి. పండుగ వాతావరణంలో కోడిపందాలు, పేకాట నిర్వహిస్తుంటారు. ఆంధ్రాలో సంప్రదాయం పేర సాగే ఈ సంస్కృతి తెలంగాణకు పాకగా రానురాను రెండు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో దీనికి పెట్టింది పేరుగా నిలుస్తున్నాయి. ఖమ్మం,భద్రాద్రి జిల్లాల్లో ఆంధ్రాను అనుకుని ఉన్న కొన్ని ప్రాంతాల్లో పక్షం రోజుల నుంచి పండుగ ప్రారంభమైతే ఇక్కడ మాత్రం నెలరోజుల ముందు నుంచే ఆరంభమవుతుంది. పోలీసులు వీటిని నిలువరించినా ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఆనుకొని ఉన్న ఆంధ్రా సరిహద్దు గ్రామాల్లో నిర్వహించు కోవడానికి రెండు రాష్ట్రాలకు చెందిన కొందరు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు జిల్లాల్లో కోడిపందాలను నిలువరించినా పందెంరాయుళ్లు సరిహద్దున ఉన్న ఏపీ గ్రామాల్లో వీటి నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రత్యేకంగా స్థావరాలు ఏర్పాటు చేసుకుని పోలీసులు వచ్చే సమాచారాన్ని ముందుగానే అందుకునేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నారు. పందాల మాటున జరిగే పేకాటలో ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకొంటున్నారు. కోడిపందాల నిర్వహణలో ఏటా కోట్ల రూపాయాలు చేతులు మారుతుంటాయి. కేవలం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లోని సరిహద్దు ప్రాంతాల్లో జరిగే పందాల్లో పెద్ద ఎత్తున పందాలు కాస్తుంటారు. కోడిపందాల నిర్వహణకు జిల్లాలో ఏర్పాట్లు ముమ్మరం అయ్యాయి. పోలీసుల అనుమతులు లేకున్నా పందాలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఎవరికి వారు చాటుమాటు ఏర్పాట్లు చేసుకుంటూనే ఉన్నారు. ఏటా పోలీసులు దాడులు చేస్తున్నా పందెం రాయుళ్లు మాత్రం ఆగడం లేదు. ఇప్పటికే పల్లెల్లో అడపాదడపా చిన్న పందాలు చాటుమాటుగా వేస్తుంటే పండుగ మూడు రోజులపాటు భారీస్థాయిలో వీటిని నిర్వహించేందుకు సమాయత్తం అవుతున్నారు. జిల్లా దాటగానే కనీసం 100 మీటర్ల దూరంలోపులోనే పందాలు వేస్తుంటారు. ఇలాంటివి అశ్వారావుపేట మండలానికి సరిహద్దున ఉన్న రాచన్నగూడెం, తాటాకులగూడెం, మేడేపల్లి, కుక్కునూరు, దమ్మపేట సరిహద్దున సీతానగరం, రాఘవాపురం, సత్తుపల్లి సరిహద్దు చింతపల్లి, భద్రాచలం సమీపంలోని తూర్పుగోదావరి జిల్లాలోని వీఆర్‌పురం మండలంలోని పలు గ్రామాల్లో కోడి పందాలు జోరుగా సాగుతాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎక్కువగా కోడిపందాల ఆట సాగుతుంది.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట మండలంలోని గాండ్లగూడెం, కొండతోగు, జమ్మిగూడెం, గుమ్మడివల్లి, మల్లాయిగూడెం, ఆసుపాక, తిరుమలకుంట, దురదపాడు, సున్నంబట్టి, మామిళ్లవారిగూడెంలలో ఏటా ఇవన్నీ షరా మామూలే. దమ్మపేట మండలంలోని నాగుపల్లి, వడ్లగూడెం, మల్కారం, మొండివర్రె, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో అన్నపుపురెడ్డి, రాజాపురం, ఎర్రగుంట, గుంపెన. ములకలపల్లి మండంలంలో తిమ్మంపేట, వెంకటాపురం, జగన్నాథపురం, పూసుగూడెం. దుమ్ముగూడెం మండలంలోని ఉప్పుసాక, నర్సాపురం, పాల్వంచ ప్రాంతంలోని మామిళ్లగూడెం, దంతెలబోరు, నగరం, ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి మండలంలోని మేడిశెట్టివారిపాలెం, పెనుబల్లి సరిహద్దులోని తిరువూరు, ఖమ్మం సమీపంలో పలు గ్రామాల్లో కోడిపందాలు ముమ్మరంగా సాగుతాయి. ఇవన్నీ అటవీ గ్రామాలు కావడంతో గుట్టుగా సాగుతూనే ఉంటాయి. దీంతో ఈయేడు కూడా పోలీసులు రంగం సిద్దం చేస్తున్నారు.

# ఏ మహిళ నోట్లోనైనా గాజుల ముచ్చట్లు

(అల్లంపూర్ మరో ఉదయం న్యూస్)

ఈ సంగతి మీకు తెలుసా ఒక్క మగ బిడ్డ ఉన్నా తల్లి ఇద్దరు మగ బిడ్డలు ఉన్న తల్లితో గాజులు వేసుకోవాలంట .ఇద్దరు బాబులు ఉన్న తల్లి అయిదుగురు బిడ్డల తల్లితో గాజులు వేసుకోవాలంట .అది కూడా సంక్రాంత్రి ముందే నంట .లేదంటే ఏదో జరుగుతుందని.ఇదే సెంటిమెంట్ ప్రచారం ఆ నోట ఈ నోట ఇప్పుడు తెలంగాణ రాష్ట్రమంతా వ్యాపించింది. గద్వాల్ జిల్లా అలంపూర్ నియోజకవర్గం ప్రతి మండలంలో అదే చర్చ ఎక్కడ చూసినా ఇదే చర్చ హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ ఇద్దరు ఆడవాళ్లు కలుసుకున్న ఇదే ముచ్చట పెడుతున్నారు.మొత్తానికి సెంటిమెంట్ ప్రచారం ఎవరు మొదలు పెట్టారో గాని .ఒక్కరూ ఇద్దరూ మగ బిడ్డలు ఉన్న తల్లులు అంతా గాజుల షాపులకు తరలి వెళుతున్నారు. షాపులన్నీ గలగల కళకళలాడుతున్నాయి .అసలే మహిళలకు గాజుల సెంటిమెంటు ఎక్కువ మహిళలు చేతులకి గాజులు వేసుకుంటే ఏ కీడు జరగదని ప్రచారం కూడా ఉంది. మట్టి గాజులు బంగారు గాజులు వేసుకుంటే లక్ష్మీదేవి కటాక్షిస్తుందని. ఎరుపు గాజులు సుమంగళి తత్వానికి ప్రతీక అని .ఆకుపచ్చని గాజులు వేసుకుంటే వృత్తి ఉద్యోగంలో రాణిస్తారని. పసుపు పచ్చని గాజులు వేసుకుంటే సొసైటీకి మంచి పేరు వస్తుందని .నలుపు నీలం రంగులో గాజులతో సమస్యలు ఎదురవుతాయని. ఇలా రకరకాల సెంటిమెంటు లో మహిళలు మాట్లాడుకుంటున్న ముచ్చట్లు కనిపిస్తున్నాయి.




# దళితబంధు కోసం కొందరి ఆందోళన

నిజామాబాద్,జనవరి11(మరో ఉదయం):

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెలరోజుల్లోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదిని బిఆర్ఎస్ విమర్శిస్తోంది. ఈ క్రమంలో కొందరు దళితబంధు కోసం అంటూ దర్నాకు దిగారు. గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. అ దళితుల అభ్యున్నతి కోసం తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేయొద్దని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన యూనిట్లకు పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ పథకం ద్వారా ఎంతోమంది దళితులు ఆర్థికంగా బాగుపడ్డారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దళితబంధు పథకం అమలయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో దళిత సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నాయని అంటున్నారు. అయితే ఇదంతా బిఆర్ఎస్ ప్రోద్బలంతో జరిగిందని స్థానికులు విమర్శిస్తున్నారు.

# సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

ఆదిలాబాద్,జనవరి11(మరో ఉదయం):

తెలంగాణలో 40 నుంచి 50లక్షల జనాభా కలిగి ఉన్న గోర్ బంజారాల ఆరాధ్య దైవం క్రాంతి కారి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ బంజారాలు కోరారు. ఈ మేరకు గురువారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ రోజును సాధారణ సెలవు దినంగా ప్రకటించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఆందోళనలు, రాస్తారోకోలు, ముట్టడి లాంటి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గత ప్రభుత్వాలను డిమాండ్ చేసినా ఫలితం లేదని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అయినా తమ విన్నపాన్ని ఆలకించి తగు చర్యలు తీసుకునేలా చూడాలని కోరారు.

# రాజా ది గ్రేట్

## అశోక్‌ది సింపుల్ లివింగ్
## ప్రశంసలు కురిపిస్తున్న నెటిజన్లు

హైదరాబాద్,జనవరి11(మరో ఉదయం):

మంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేసినా సాదాసీదాగా ఉండడం మాజీమంత్రి అశోకగజపతిరాజుకు అలవాటు. ఆయన ఏనాడూ తాను రాజకుటుంబానికి చెందిన వ్యక్తిననే అహంభావానికి పోలేదు. రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి, అయినా.. గతంలో ఏడు సార్లు ఎమ్మెల్యేగా, తర్వాత ఎంపీగా కూడా పనిచేశారు. కానీ ప్రస్తుతం మాత్రం అతను చాలా సాధారణంగా ప్రజలతో కలిసి జీవిస్తున్నారు. అతను గతంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా కూడా పనిచేయడం విశేషం. విజయనగరం రాజ కుటుంబం నుంచి వచ్చిన అశోక్ గజపతి రాజు సాధారణ వ్యక్తిగా జీవించడానికే ఇష్టపడతారు. తాజాగా ఆయన తన కుటుంబంతో కలిసి హైదరాబాద్ రైల్వే స్టేషన్‌లో రైలు కోసం ఎదురు చూస్తున్నారు. ఆ క్రమంలో అతనికి సంబంధించిన చిత్రాలను ఓ వ్యక్తి క్లిక్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడైన కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు నిరాడంబర జీవితం గడపడం పట్ల నెటిజన్లు పలు రకాలుగా కామెంట్లు చేస్తున్నారు. రాజు సింప్లిసిటీకి ఇది నిదర్శమని ఓ వ్యక్తి ప్రశంసించారు. అతను ఎటువంటి భద్రత లేకుండా విజయనగరం వీధుల్లో తిరగడం నేను చుశానని మరోక వ్యక్తి కామెంట్ చేశారు. రాజ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ అతను ప్రజా జీవితంలో నిజాయితీగా ఉంటారని ఇంకొక వ్యక్తి వ్యాఖ్యానించారు. ఈ చిత్రాన్ని టీడీపీ తన సోషల్ మీడియా విభాగమైన ట్విట్టర్‌లో పోస్ట్ చేయగా..ఈ పోస్ట్‌ను షేర్ చేసినప్పటి నుంచి లక్షా 35 వేల మందికి పైగా ప్రజలు దీన్ని వీక్షించారు. అంతేకాదు 4727 మందికిపైగా లైక్ చేసి అనేక మంది రీట్వీట్లు కూడా చేస్తున్నారు. అయితే గజపతి రాజు గతంలో 1978లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికై ఏడు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. రాజు 1983లో తొలిసారిగా కేబినెట్ మంత్రి అయ్యారు. దీని తర్వాత 2004 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖల పోర్ట్‌ఫోలియోను ఆయన నిర్వహించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కానీ 2018 మార్చిలో రాజీనామా చేశారు. ప్రస్తుతం గజపతిరాజు విజయనగరంలోని గజపతుల బంగ్లాలో నివసిస్తున్నారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో తన నియోజవకర్గానికి చెందిన వారిని ఎవరినీ హైదరాబాద్‌కు రానిచ్చేవారు కాదు. సమస్యలను నేరుగా తాసిల్దార్, కలెక్టర్లకు అర్జీలు సమర్పించేలా చేసేవారు. సమస్యలను వారికి చెప్పినా పట్టించుకోకపోతేనే ఆయన రంగంలోకి దిగేవారు. తనవద్దకు రావడం వల్ల అనవసరంగా ప్రయాణ, లాడ్జి ఖర్చులు అవుతాయని వాదించేవారు. అందుకే ఆయన పేషీలో ఎప్పుడూ పైరవీకారులు కూడా ఉండేవారు కాదు.

## అయోధ్యను దర్శించుకునేలా చర్యలు
## ప్రత్యేక రైళ్లను నడపనున్న రైల్వేశాఖ

హైదరాబాద్,జనవరి11(మరో ఉదయం):

దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు అయోధ్య పట్టణానికి పోటెత్తనున్నారు. యూపీ ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలకూ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు చెందిన భక్తులు రైలు మార్గంలో అయోధ్యకు చేరేందుకు వీలుగా రైల్వే సర్వీసులను భారీగా పెంచాలని భారతీయ రైల్వే నిర్ణయించింది. రామ మందిరం తెరుచున్న తరవాత 100 రోజుల పాటు దేశంలోని పలు చోట్ల నుంచి 1000 రైళ్లు ప్రత్యేకంగా నడపనున్నట్టు వెల్లడించింది. జనవరి 19వ తేదీ నుంచి ఆ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి మూడు రోజుల ముందు నుంచే ఈ రైళ్లను అందుబాటులోకి తీసుకురావడం వల్ల భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అయోధ్యకు చేరుకునే అవకాశముంటుందని అధికారులు భావిస్తున్నారు.మరోవైపు, భక్తుల రద్దీ దృష్టిలో పెట్టుకుని అయోధ్యలోని రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనులు చేపడుతున్నారు. రోజుకు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య స్టేషన్ పనులు పూర్తి కానున్నాయి. జనవరి 23వ తేదీ నుంచి రామ మందిరాన్ని భక్తులు దర్శించుకోవచ్చు. తెలుగు రాష్ట్రాలప్రజలు సైతం అయోధ్య రాముడిని దర్శించుకునేలా రైలు సౌకర్యం ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా రెండు రైళ్లు అయోధ్యకు చేరుకుంటాయి. యశ్వంతపుర నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే రైలు (15024) కాచిగూడ మీదుగా అయోధ్యకు వెళ్తుంది. ప్రతి శుక్రవారం ఉదయం 10.50 నిమిషాలకు గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ (15024) కాచిగూడలో బయల్దేరుతుంది. అలాగే తెలుగు రాష్ట్రాల్లో ధర్మవరం, అనంతపురం, కర్నూలు సిటీ, మహబూబ్ నగర్, కాచికూడా, ఖాజీపేట, సిర్పూర్ కాగజ్ నగర్ స్టేషన్లలో ఆగుంది. 1690 కిలోమీటర్లు ప్రయాణించి శనివారం సాయంత్రం 4.30కు అయోధ్య చేరుకుంటుంది. అలాగే తమిళనాడు లోని రామేశ్వరం నుంచి విజయవాడ మీదుగా శ్రద్ధ సేతు ఎక్స్‌ప్రెస్ (22613) అయోధ్యకు వెళ్తుంది. ఈ రైలు విజయవాడలో ప్రతి సోమవారం రాత్రి 8.10 గంటలకు బయల్దేరి 1813 కిలోమీటర్లు ప్రయాణించి బుధవారం తెల్లవారుజామున 4.00 అయోధ్య జంక్షన్‌కు చేరుకుంటుంది. గూడూరు, విజయవాడ, వరంగల్ స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, పుణెళి, కోల్‌కత్తా, నాగ్‌పూర్, లక్నో, జమ్ము నుంచి ఈ రైళ్లను అందుబాటులోకి తీసుకురానుంది రైల్వే. దీంతోపాటు, కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి ఛార్టెర్డ్ సర్వీసులు అందించనున్నట్లు సమాచారం. ఇక, ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## కోమటిరెడ్డి, హరీష్‌లకు షర్మిల ఆహ్వానం
## కొడుకు పెళ్లికి రావాలని పత్రికలు అందచేత

హైదరాబాద్,జనవరి11(మరో ఉదయం):


కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తనయుడు వైఎస్ రాజారెడ్డి నిశ్చితార్థం ఈనెల18న, ఫిబ్రవరి 17న వివాహం జరగనున్న విషయం తెలిసిందే. దీనికి షర్మిల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. అలాగే ప్రముఖులకు స్వయంగా ఆహ్వాన పత్రాలు అందచేస్తున్నారు. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి, గవర్నర్ తమిళసైకి ఆహ్వానాలు అందించారు. అలాగే షర్మిల తెలుగు రాష్ట్రాల్లోని పలువురు రాజకీయ ప్రముఖులను పెళ్లికి ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలోనే షర్మిల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రిక అందించారు. అలాగే మాజీ మంత్రి,సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుని సైతం షర్మిల ఆయన నివాసంలో కలిశారు. తన కుమారుడి వివాహానికి కుటుంబ సమేతంగా వచ్చి ఆశీర్వదించాలని కోరారు.

THURS - M U_SAT - M U.qxd 11-01-2024 09:33 PM Page 4



# విజువల్ వండర్‌గా హను-మాన్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వస్తున్న ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జా హీరోగా నటించిన ఈ మాగ్నమ్ ఓపస్ చిత్రం.. టీజర్, పాటలు, ట్రైలర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో గ్లోబల్ లెవల్‌లో క్రేజ్ సంపాదించుకుంది. హను-మాన్ సంక్రాంతి కానుకగా 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. సినిమా విడుదలకు ఒక రోజు ముందే ప్రీమియర్ షోలు ప్రకటించగా.. టికెట్లు అన్నీ హాట్ కేక్‌లా అమ్ముడైపోయాయి. దీంతో సినిమా కోసం ప్రేక్షకులు ఎంతగా వేచి చూస్తున్నారనేది అర్థమవుతోంది. తాజాగా ఈ సినిమాను చూసిన బాలీవుడ్ క్రిటిక్ తన రివ్యూని ట్విట్టర్ వేదికగా పంచుకున్నారు. సినిమాలో ఏమేం బాగున్నాయో వివరంగా చెబుతూ.. 'హను-మాన్'కు 3.5 రేటింగ్ కూడా ఇచ్చారు. ప్రశాంత్ వర్మ ఒక సాలిడ్ ఎంటర్‌టైనర్‌ని ప్రేక్షకులకి అందించాడు. హనుమాన్ సినిమా చాలా బాగుంది. ఇందులో డ్రామా, ఎమోషన్స్, వివిఎక్స్, పురాణాలకు సంబంధించిన విషయాలతో ప్రశాంత్ వర్మ ఈ సినిమాని మలిచాడు. గూజ్‌బంప్స్ తెప్పించే సీన్లు, అదిరిపోయే క్లైమాక్స్.. ఈ సినిమాకు ప్రధాన బలం. నేను ఈ సినిమాను ప్రేక్షకులకు రికమెండ్ చేస్తున్నాను. ఆర్టిస్టల విషయానికి వస్తే.. ఇందులో నటించిన నటీనటులందరూ అసాధారణమైన నటనను కనబరిచారు. తేజ సజ్జా తన పాత్రకు న్యాయం చేశాడు. వరలక్ష్మి శరత్ కుమార్ తన మార్క్‌ని ప్రదర్శించింది. వినయ్ రాయ్ చాలా భయంకరంగా కనిపించాడు. సముద్రఖని తన సూపర్ ఫామ్‌ని కొనసాగించాడు. వెన్నెల కిశోర్ చాలా బాగా చేశాడు. డబ్బింగ్ కూడా పర్ఫెక్ట్‌గా కుదిరింది.





# థియేటర్లలో

# గుంటూరు కారం సందడి

## మేకింగ్ వీడియోను వదిలిన చిత్రబృందం

ప్రపంచవ్యాప్తంగా సందడి చేయబోతున్న సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా నుండి మేకర్స్ మేకింగ్ వీడియోని వదిలారు. శుక్రవారం వడుదల కానున్న చిత్రం కోసం అభిమానులు సందడి చేస్తున్నారు. వీడియో చూస్తుంటే హిట్టు కళ కొట్టిచ్చినట్లు కనబడుతోంది. ఇందులో ఆర్టిస్టలందరినీ చూపించారు. దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ మేకింగ్ స్టైల్‌ని తెలిపేలా ఉన్న ఈ మేకింగ్ వీడియోలో.. సూపర్ స్టార్ మహేష్ బాబు స్వాగ్ చూసి.. సలామ్ చేయాల్సిందే అనేలా ఫ్యాన్స్‌కి ట్రీట్ ఇచ్చారు. ఫైట్స్, కామెడీ సీన్లు.. ఇలా అది, ఇది అని కాకుండా.. అన్నిరకాలుగా ప్రేక్షకులను అలరించే కంటెంట్ ఇందులో ఉన్నట్లుగా ఈ మేకింగ్ వీడియో చూస్తుంటే తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. క్లాస్, మాస్, ఫ్యామిలీ లేదా యూత్ అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించగల, అన్ని వర్గాలలో ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న అరుదైన స్టార్లలో సూపర్ స్టార్ మహేష్ బాబు ఒకరు. అలాగే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ క్లీన్ ఫ్యామిలీ ఎంట్టంల్గ÷నర్లను అందిస్తూ, మాస్ ప్రేక్షకుల నుండి కూడా అదేస్థాయిలో ప్రశంసలు పొంది ఎంతో ఖ్యాతిని సంపాదించారు. వీరిద్దరూ కలిసి ఇప్పటి వరకు చేసిన 'అతడు, ఖలేజా' కల్ట్ క్లాసిక్‌లుగా నిలిచాయి. ఇప్పుడు 14 సంవత్సరాల విరామం తర్వాత మళ్లీ ఈ కాంబినేషన్‌లో సినిమా అనగానే అంచనాలు మాములుగా లేవు. గుంటూరుకు చెందిన రమణగా మహేష్ బాబు తన కోసం రాసిన మాస్ పాత్రలో తనదైన శైలిలో ఒదిగిపోయారు. ఆయన పాత్ర తీరుని తెలుపుతూ విడుదల చేసిన గ్లింప్స్.. అలాగే టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే విశేషంగా ఆకట్టుకుని సినిమాపై ఎక్కడాలేని అంచనాలను పెంచేశాయి. ఈసారి మహేష్ బాబు సరికొత్తగా కనిపిస్తున్నారు. ఆయన చెప్పే డైలాగ్స్, ఆయన యాటిట్యూడ్, ఆయన ఎనర్జీ అన్నీ కూడా ఇటీవలి కాలంలో ఆయన చేస్తున్న చిత్రాలకు భిన్నంగా సరికొత్తగా ఉన్నాయి. దాదాపుగా మహేష్ శైలి ఆయన తండ్రి సూపర్ స్టార్ కృష్ణ స్నేహపూర్వక శైలిని, మాస్ పాత్రలలో బాడీ లాంగ్వేజ్‌ని గుర్తు చేస్తుంది. శ్రీలీల హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి ఓ కీలక పాత్రలో కనిపించనుంది. రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, జగపతిబాబు, జయరామ్ వంటి వారు ఇతర ముఖ్య పాత్రల్లో నటించారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ (చినబాబు) ఈ చిత్రాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.








# శింబు సరసన నటించాలన్నదే కోరిక: దేవయాని

తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించిన ఢిల్లీ భామ దేవియాని శర్మ కోలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు తహతహలాడుతున్నారు. ముఖ్యంగా కోలీవుడ్ మోస్ట్ బ్యాచిలర్ శింబు సరసన నటించాలని తెగ ఆరాటపడుతున్నారు. తన జీవితాశయం కూడా శింబు సరసన నటించడమేనని అంటున్నారు. 2021లో 'రొమాంటిక్' అనే చిత్రం ద్వారా వెండితెరకు పరిచయమైన దేవియాని శర్మ... పలు రకాల నృత్యాల్లో శిక్షణ పూర్తి చేశారు. తన తమిళ సినీ రంగ ఎంట్రీపై ఆమె స్పందిస్తూ.. 'తెలుగు, హిందీ భాషా చిత్రాల్లో నటించినప్పటికీ.. తమిళంలో నటించాలన్న కోరిక బలంగా ఉంది. ముఖ్యంగా శింబు సరసన నటించాలన్నదే నా జీవితాశయం. కేవలం హీరోయిన్‌గానే కాకుండా, ప్రేక్షకులను మెప్పించే అన్ని రకాల పాత్రలు చేసే నటిగా గుర్తింపు పొందాలి. కీర్తి సురేష్, సాయిపల్లవి నాకు ఎంతో ఇష్టమైన హీరోయిన్లు. వీరే నాకు ఆదర్శం. శింబు సరసన నటించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నా. ఇందుకోసం ముమ్మరంగా నా వంతు కృషి చేస్తున్నా' అని దేవియాని శర్మ పేర్కొన్నారు. దేవియాని శర్మ ఇటీవల నటించిన వెబ్ సిరీస్‌లన్నీ మంచి ఆదరణను పొందిన విషయం తెలిసిందే. ముఖ్యంగా 'సేవ్ ద టైగర్స్', 'సైతాన్' వెబ్ సిరీస్‌లలో దేవియాని శర్మ నటనకు మంచి గుర్తింపు వచ్చింది. బోల్డ్ సీన్స్‌ని కూడా ఆమె ధైర్యంగా చేయడంతో.. ప్రస్తుతం ఆమెకు ఆఫర్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ఆమెకు కోలీవుడ్ నుండి పిలుపు వచ్చినట్లుగా తెలుస్తోంది. త్వరలోనే ఆమె కోలీవుడ్‌లోనూ బిజీ నటిగా మారతాననే ధీమాని వ్యక్తం చేస్తోంది.



# షూటింగ్‌లో నితిన్‌కు గాయాలు

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్‌కు ప్రమాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. నితిన్ ప్రస్తుతం వేణు శ్రీరామ్ డైరెక్షన్‌లో తమ్ముడు అనే సినిమా చేస్తుండగా.. దిల్ రాజు ఈ మూవీని నిర్మిస్తున్నాడు. ఇటీవలే ఈ మూవీ ప్రారంభంకాగా.. షూటింగ్ కోసం మారేడుమిల్లి అడవులకు వెళ్లారు. షూటింగ్‌లో భాగంగా భారీ యాక్షన్ సన్నీ వేశాలు జరుగుతున్న సమయంలో నితిన్‌కు గాయాలు అయినట్లు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలపై.. నితిన్ టీమ్ తాజాగా స్పందించింది. నితిన్ గాయపడినట్లు వస్తున్న వార్తలు అబద్ధమని వాటిలో నిజం లేదని తెలిపాయి. నితిన్ ప్రస్తుతం భుజం నొప్పితో బాధపడుతున్నాడని ఈ కారణంగానే కొన్ని రోజులు షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చాడని తెలిపింది. భుజం నొప్పి కారణంగా ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నాడని వెల్లడించింది. తమ్ముడు సినిమాలో నటిస్తున్న నితిన్ ప్రస్తుతం ఒక మంచి కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఆయన చివరిగా నటించిన 'ఎక్స్‌ట్రా.. ఆర్డినరీ మ్యాన్', మాచర్ల నియోజక వర్గం సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ డిజాస్టర్‌లు అందుకున్న విషయం తెలిసిందే. దీంతో తన ఆశలన్నీ 'తమ్ముడి' పైనే పెట్టుకున్నాడు.



# సుకుమార్‌కు బర్త్‌డే విషెష్ చెప్పిన పుష్ప

టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. 19ఏళ్ల క్రితం 'ఆర్య' సినిమాతో ఇండస్ట్రీలోకి దర్శకుడిగా ఎంట్రీ ఇచ్చి.. తొలి సినిమాతోనే ప్రతిభ కలిగిన దర్శకుడిగా తిరుగులేని గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇక 2021లో వచ్చిన పుష్ప సినిమాతో ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేశాడు. రాజమౌళి తర్వాత టాలీవుడ్ సినిమాను జాతీయ స్థాయిలో నిలబెట్టాడు. ఇదిలావుంటే.. నేడు ఈ లెక్కల మాస్టారు పుట్టినరోజు. ఈరోజు ఆయన 53వ వసంతంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా దర్శకుడికి అభిమానులు, సెలెబ్రిటీల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అయితే తాజాగా టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సుకుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాడు. హ్యాపి బర్త్‌డే టూ మై జీనియస్ సుక్కు డార్లింగ్ అంటూ బన్నీ రాసుకొచ్చాడు. దీనితో పాటు 'పుష్ప: ది రైజ్' సెట్స్ నుంచి ఒక చిత్రాన్ని పంచుకున్నాడు. ప్రస్తుతం సుకుమార్ పుష్ప సీక్వెల్లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. అల్లు అర్జున్ హీరోగా వస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందాన హీరోయిన్ గా నటిస్తుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు.



Printed,Published and Owned by GILAKARA SRIDHAR,Printed at M/S Kakatiya Printers,H.No.24-91/72,73,74 IDA,Uppal,Uppal Mandal,Medchal-Malkajgiri District, Telangana, Published at, H.No. 1-5-631/276,Ambedkar Colony, Old Alwal Village, Alwal Mandal, Medchal-Malkajgiri District,Telangana., Cell : 91548 42842, Editor: GILAKARA SRIDHAR RNI No. TELTEL/2016/71618., Email : maroudayam20@gmail.com